తరుణి! మదీయనూత్నకవితాబహుమార్గములందు నిచ్చలున్

ఎవ నను నేఁ బరీక్ష కొలయించిన శోకములోని మొల్లయా
పదఁగను దుఃఖముల్ పడునుపట్టిన పోలిక నన్ను నేన చూ
చెద నటువంటి నాకునయి చెందినభార్యవు నాదుమేనికిన్
బావలిన కొంచెమైన సిరి పుట్టినతోన త్యజించి పోయితే

ఇక్కతనంబు లీగిడన లీతలతిక్కలు పాఁతమాటలా
చెక్కడ నక్కడే విడచి పోగెడు వారలుగాని భావుకా!
అక్కడ నక్కడన్ వెలుఁగులారన చోటుల నాకవిత్వమా
దక్కమనీయదైవతమహఃప్రపగం బని గుర్తు పట్టితే?

పకటనచోకగుంఫమునుపజ్ఞ విచిత్రపుఁ గావ్యగంగభూ
మికిఁ వెగవోలె నీవెలుఁగు మెత్తిన యందము థైర్య మూది నే
న కరుణవిప్రలంభరసనాయకుఁడన్ గవిగూడ నేనె భూ
మిక శోకవంద మొత్తెదసుమీ! అల సూత్రము నీవు పట్టుటన్

బెగడుపడంగ నాహృదయవీణను దంత్రులు బిఱ్ఱుగాఁగ లా
గి గుడుసు లేద నెక్కువ బిగించినచోఁ దెగునో యటంచు బె
ట్టుగ సవరించినన్ దటిమెదున్ జుమి మోసి విచిత్రగాయనీ!
తెగి యొకఫెల్లునన్ జరమతీవ్రవినాదము రేగునట్లుగన్

జోలియమృతంబు నింపుకొనుచో సిటు నాసుధ యొల్కిపోయెదో
సిలి తడియారి లేఁతపాఁక జీలిన సన్ననిపేసులైన వ్రే
ళులయెడ నాకుఁ గల్గు స్మృతిశోభము సాధుసుధాపరిసాదితో
త్పలమకరందరీతి కవితాసుఖభోగుల కెట్లు పంతునో

ముంపుగ కొండయంచుఁ బడఁబోసెను నేఁడుఁగుధార నారిపా
తంపు శిరోపరిస్థలముదారఝరంబున ఘూర్ణితాంబువుల్
కంపితఝంపలున్ గళపెళల్గల నాకవనంపుఁదోరివలో
సొంపుగఁ జూడఁగాఁ బ్రకృతిశోభనమొకాక మఱేమి యున్నదో

మనసు విధూతమై మఱియు మాట విధూతము పీనికైత యం
దని యెవఁడేని నన్నది యథార్థము తేనియసోనజాలుగాఁ
జనదు మదీయధార కొనసాఁగెడు నీకరుణన్ కృతార్థతన్
గనినది కాక భావుకజగత్తున కర్థవిచారయోగ్యమై

సహజప్రీతి

[స్మృతిశతకము : ఉవపరి]

మరి యెటు నిన్ను నే నడవిమధ్యమునందున నైన గంపనే
మునునడి నెచ్చటో బ్రదికియుండు నటంచు దలంచి నెన్నడో
పెనుమునకుఁ బుట్టిల్లు తనభాగ్యను బిడ్డలనుం గతించి పో
యి చనిన వారి నెప్పుడో యదృష్టము పండిననాఁడు చూడఁగన్

తొలకరులు పండుచున్నయవి ధాన్యపు సస్యము లీనుచున్న దు
ష్పగముఁ జల్లగాలులును వచ్చెను నిన్నిన నుల్లె ప్రాంతలోఁ
దదుణి నుదాత్తసంస్థిత యుదారమనోహరభావ గొన్న న
త్నగములు దాఁటినన్ దిరిగి తాఁ గనుపించను వచ్చుచున్నదున్

ఆవిధుఁగ మరి యాశ్మశానముచు నాహా! నాదొపన్ భూత్రరే
ఖావిస్పష్టముగాఁగఁ గన్పడెడు నేకాలాబు వీపూత్రిగే
ఖావిధ్వంసకముల్ దయాగహితముల్ కాఁగా నక్షత్రముల్నై
పోవున్ నీమధుపూత్రి నాయెడఁదలోఁ బూర్ణంబుగా మాంపఁగన్

బారిదిన్ వే పరిణామ మొందఁగ నశించుం బూర్వరూపంబు ను
త్తరకాలంబున నూత్నరూప మునౌ తరోత్క్రి వికల్పంబుగాఁ
బరఁగున్ నీసుఖ మే నెఱింగిన పురాపశ్చాద్భావోజ్జ్వల
త్స్ఫురణం బంతయుఁ జచ్చిపోయినది హాహా! మత్తనూయష్టికన్

ఎడఁదయు దేహమున్ మనసు నిత్రయమందునఁ బూర్వపూర్వమున్
జెడుచునున్న యీయెడఁద ఛిన్నతఁగాంచినఁదక్కరెండునుం
జెడకయుఁ జెడ్డయట్లె, పరిశిష్టము జీవిత మెల్ల నూరకే
యొడలునఁ గీలుద్రిప్ప మనసొప్పగ నాడెదనల్లు లోఁ చెదన్

అమ్మయి నాలుగైన పురుషార్థములందునఁ గామ మొండె దే
హమ్మునయందునన్ సహజ మైనది గే స్త్రవునాఁడు ధర్మనా
మమ్మున యోగచిత్తుఁడును మాధ్యమ గామలతావిభేదనో
గ్రమ్మయి జీవితంబు చెడఁగా సహజంబగు చావు పొందుటే.

ఒగి ధగ దారయోగులు మహోన్నతచిత్తులు కొంద అందు రే
సగమగు జీవితమ్మునను చాలక యోగము భగ్నమందినన్
మిగిలిన జీవితమ్మునను మేదిని ధర్మము రక్ష చేయు వృ
త్తిగ మనుచుందు రూర్జితమతిన్ దనునష్టి ప్రతీక్ష చేయుచున్

ఒకయశనిపాతమున నుర్విజ యొక్కఁడు వ్రీలిపోవు త
క్కక సగమందునం జివురుఁ గాయయుఁ బచ్చదనంబుఁబొల్చు నీ
సకలము మింటియందున నెసంగున బోదయు నెంతకష్టమై
ప్రకటితమైన లోభము పరశ్వధవృత్తులకుం ఘటించుమన్

ఒకపెనుమర్రి యిట్టులయియుండియుఁ జుట్టుననున్న బాలవృ
క్షకముల శక్తిచే పిల్చి కాష్ఠతఁ బొందకయుండఁ జూచు వా
రికి ధరణీజభావ మురరీకృతముం గలిపించుచుండుఁ బా
ర్శ్వకలితమైన యార్ద్రిత యురస్థ్సముగా భ్రమ పెట్టు చెంతయున్

తెచ్చి సువర్ణమౌ ప్రతికృతిన్ రఘురామకథాశ్రితూర్జితా-
భ్యుచ్ఛ్రయమార్గ మేఁగెదన యుర్విజవాలిక నీవ తోఁతు నా
కచ్చరసైన నామొడఁదఁ గన్నవితావులు చెల్ల రేఁగునా!
యెచ్చటి కాతపోవనము లేగితివేని హా తేఁడ్రియాకృతీ!

స్వప్న వాంఛ

[స్మృతిశతకము : 2 వ పది]

జాగ్రత్స్వప్నము లివ్వి రెండు వినులాచ్ఛభ్రాంతిమూలంబుతే
జాగ్రత్కాలపు భ్రాంతి జొక్కి మఱి యాస్వప్నంబునం జొక్క
న్యాగ్రిస్వాప్నికజాగ్రతంబులను నేలా వేరు చేయంగ ధా
రాగ్రాహ్యంబుగ నెల్ల స్వప్నముల నారా! నిన్ను దర్శింపక

కలితసర్వజాగ్రత్కాలఖండములను
జ్ఞేయ మొక్కఁ డనుస్యూతమై యొసంగు
నట్లె దేహాంతరముల స్వప్నాంతరముల
నేల కారా దనుస్యూతి యేకధార

అదియును జాగ్రదవస్థా
స్పదమగు జ్ఞేయంబుతో నెసంగిన నైక్యా
బుదితానేకంబులు దుః
ఖదములు సందర్భములు సుఖదముల్ చెలంగున్

కడునడి నీవు స్వప్నలతికాసుమమంజరి వౌచు నిచ్చలున్
గడఁగి యనుగ్రహించిననుగాని మదానతజీవితంబునం
దొడిగెద సూనముం దొడువఁ దూలిన నీదగు తావిపెల్లునం
గడిగెదఁగాదె నామెడఁదఁ గ్రమ్మిన దుఃఖమలంబు భామినీ!

ఈధారాభవదీయదర్శనముకై యేలా విచారింపఁగా
సాధారణ్యము కాని కన్పడుట నాస్వప్నంబున న్నీవు దు
స్సాధంబైనది నీవు తోఁచుట, మనస్సంచారిభావంబు లే
గాథల్ కట్టుచు స్వప్నమం దనిన వాక్యంబుల్ వృథాజల్పముల్

మెలఁత! సుషుప్తియొక్క పొలిమేరలయందలియల్పముల్ కుమా
రింబటలు, స్వప్నముల్ కలవరింతలు, గాఢసుషుప్తిలగ్నముల్
కల లనిపించుకోఁబడిన గానవ మందవు స్వప్నవాచ్యముల్
మలసిన జీవభావగతమర్మమనోహరసంవిదంబుధుల్

జీవుల భావనాబలము చేతను సంస్కృతు లెల్ల స్వప్నధా
రావలమాన మంచు నవరాద యమైన భవన్నిమగ్నతన్
భావన నాది యొప్ప నొకస్వప్నమునందున రావు నీవు గు
ర్భావులు కల్పనాకుటిలవాక్కు లతీంద్రియద్రష్టృమానులున్

కలఁ గనెడువారికంటెన్
గలయందున వచ్చు జీవి కరము ప్రధానం
బలఘుతరకామనిహతులు
కలలందున వచ్చి తాము కన్పింతు రహో!

ఈ వాక యోగినీప్రకృతి వేటికి వచ్చెదు స్వప్నసీమలం
దీవెడ భావనాపటిమకృష్టవు గావును నీవు రావునన్
జీవులు కొందఱున్ దనువు చెందెద రాత్మకృతాల్పతాపసుల్
భావన బంధులందుఁ బెఱవారలఁ గర్మఫలంబు పంచఁగా

తావలమైన కర్మఫలదాతలు తారు వివర్తమూర్తులై
దేవతలైనఁ దాల్చెదరు దివ్యశరీరచయం బుపాసనా
భావన మూర్తికట్టెదరు పండినజీవు లరూపభావితుల్
భావనచేతఁ గన్పడరు వ్యాప్రియమాణపథంబు మాయఁగన్

దుఃఖచర్చ

[స్మృతిశతకము : లవపగి]

హృదయము మానసంబు నివి రెండును రెండు విభిన్నవస్తువుల్
హృదయము దానితోడిన యది యొప్పను దానిపై చర్చచేసి యి
య్యది యిది దీనియందు ఫలితార్థము సున్న యటంచుఁ జెప్పి సం
గుదురుచుకోదు సంతసిలుఁ గుందు నసహ్యత రూపుఁ గొన్నదై

హృదయము మాయముద్ద యదియే కలిజీవుని సుఖాలహాసనీ
బహువర్ణాలు సర్వముఁ హృదయపాలితముల్ చిదనంతభావసం
పద పొందికొన్న వస్తువది మాయను లక్షణాల్ ఘటించుకొ
న్నదియును మాయనుండి యొకనాఁడును వచ్చెడునూగా లేదిదిఁ

రహిని బునఃపునఃకలితబహ్మపదార్థనుహాసుభూతికిం
గుహారముతోడనే యలముకొంచును మాయ మొగ్గల్లు వీల్చు దే
ప్రహారముతోన నుండిన యిగమ్మదవృత్తిని నిత్యవర్షహా
ద్దహారము కాలమూర్తి యనుదారతఁ జీకటులఁ భజింపుమఁ

తొలిబుధులైన యోగపురుషుల్ సహజంబు నుపాసనాక్రియా
కలితపథంబులం దొకటిగా గ్రహియించిరి కావ్యమార్గగా
హులు రసానుభూతి పరమార్థముగా భరతాదులౌ మునీం
ద్రులు హృదయప్రధానతను నూల్కొని చెప్పిరి విజ్ఞతాఖనుల్

ఆనందంబును దుఃఖ విరాయుగళముం దానందసాగమ్ముల్
లేనే లేవు శరీరధారులకు నోలిన్ దుఃఖసాగమ్యసం
స్థానంబుల్ తనువుల్ శుచావధికసంధా చర్వణాంత్యస్థితిన్
దానై యీమొదయే రసాకృతిగ సంధానించు బ్రహ్మాత్మయున్

హృదయము దుఃఖముద్ర వహియించును దాని మనస్సు రేఁచునీ
హృదయము సౌఖ్యముద్ర వహియించును దానిమనస్సు రేఁచునీ
మొదకు మనస్సు సారథి యహీనుఁడు తారథి భావయోగి తాఁ
గదలుటయే సతంబు పనిగాఁగొను సారథిచేతఁ గృష్టుఁడై

కలఁగి సగానఁ జీఁకటి సగమ్మునఁ దెల్వి మనస్సు వేయుఁగీ
తుల నటు చెప్ప వేయిఫణితుల్ గొని యిట్టులఁ జెప్ప నిట్టు కొం
దలఁబడఁ జేయు వెంబడిన ధైర్యము చెప్పను నిల్వనీను చం
చలమగు నిత్యవృత్తిని నిజంబగు దుఃఖము దానిరూపమై

ఎడఁదను వేయిమార్గముల నియ్యది మోసము చేయు నందుఁగో
నొఁచుపుగఁ దాను బాధపడుచుంటి నటంచును జెప్పఁ గాలిలో
నడఁగిన ముల్లు నేయితరమైనను రాచుక బాధపెట్టు నీ
చెడుమన సెప్డు రాచున హృషీకములంట నెడంద దుఃఖమున్

పండినచేను దేహ మొకపాపపుఁబుస్వగ దుఃఖ మొప్పినన్
జాడతిరానిలంబుగను సాఁగి మనస్సు పొలాన సంతతున్
నిండఁగఁజేయు దీని నననిన్ మొదలంటఁగఁ ద్రుంచు నెప్పుడో
గుండెయు నిండుకుండ శోణఁకున్ మనసెప్డు కదల్చుచున్కిచే

ఈ దుఃఖంబులుగూడ నిష్టములుఁగాదే గుండెకున్ దీప్రహ్రా
చ్చేదముల్ పూర్వపుసౌఖ్యముల్ స్మృతికిఁ దెచ్చున్ మానసం
బుగ్రబా
ధాదీర్ణంబగు దుఃఖమందునఁ బురాతత్సౌఖ్యభావంబు సం
పాదించున్ స్మృతిరూపజీవు పటవన్మాయాచ్ఛిదాహేతువై

మృత్యువిచారము

[స్మృతి శతకము : నవపది]

ఎంచి క్రీడోపయోగరాహిత్యకలనఁ
గాయ చచ్చిపోయిన దండ్రు కర్దనముల
అనుభవాయోగ్యతాజుష్టమైన ఫలము
చచ్చిపోయిన దండ్రు రాస్వాదవేళ

అనుభవబుద్ధి దీనిపరమార్థముఁ జూచిన నెల్ల వానియం
దనుభవబాహిరంబయినయట్టి యవస్థను జచ్చు టందు ర
య్యనుభవముల్ స్వనిష్ఠమునునై పరనిష్ఠమునై కనంబడున్
మనుజులయందు మృత్యు వనుమాటకు నెక్కుడవైన యర్థమై

తదితరమంతయుం దలఁపఁ దత్సమయంబునఁ దత్తదింద్రియా
స్పదమగు నేకదేశమున సాఁగి యొకించుక కూర్చు దుఃఖ మి
య్యది సకలేంద్రియార్ద్రపరమార్థమునం గింకురించి సన్వహా
బ్రమకునయందుఁ గ్రమ్మియవురా! యనుభూతినిఁ జిచ్చువెట్టుఁబో

అనుభవబుద్ధి చచ్చినఁ దనంతట మృత్యువు చచ్చినట్లె య
య్యనుభవబుద్ధి చచ్చినఁ దనంతట మాయయును చచ్చినట్లు చ
చ్చిన దనుమాట లోకమును జెందిన దాయనుభూతి లోకసం
జనితము లోక మియ్యదియు జంట పరిభ్రమణోగ్రశీలమై

అనుభవ మెన్న లోకఘటితార్థము యైనను జీవులక్షణం
బనుభవబుద్ధి జీవునకు నబ్బెను మాయను బొందియుండ్రి దా
న, విభృతుఁ డేకమూర్తి తోచినాఁడది హేతువుగాఁగ నీతఁడా
యనుభవ మెల్ల నేకవిషయంబుగఁ జేసి రమింప నెంచెడున్

తరుణీమృత్యుజమైన దుఃఖ మిది యుత్థంభూతమై గాఢను
ర్భరమౌ దుఃఖము నాత్మలక్షణసమగ్రత్వం బొచు దీపించు ని
గ్భర మీమృత్యు వనిత్యతాప్రకటరూపం బీయనిత్యత్వ మీ
మరణంబై కనిపించుచున్నయది సమ్యగ్దగ్ధనాథ్యంబుగా.

ఇదియు స్పృశించునంతవఱ కెద్ది యనిత్యమెు గోచరించుచు
న్నది పరిశిష్ట మయ్యది సనాతన మన్న యభిజ్ఞ కూర్చుచు
న్నది యొకదుఃఖ మియ్యది ఘనంబుగఁ గూర్పకయున్న దీనివం
టిది మఱియొండు లేదు ప్రకటీకృతచిత్కళ తోఁపఁజేయఁగన్.

ఒకండే వస్తువు దానికేమి యొకండై యొప్పారునే వ్యావహా-
రికముగ లేమిని స్వీకరింపక సమర్థింపంగ రాదామె భ-
ప్రకటదంబాకృతి, మాయ యన్న నిది మిథ్యావస్తుసాహాయ్యరం-
జకమై యొప్పుట నిత్యవస్తువు దిదృక్షాశీలురకౌ వారికిన్

అసలు చూచెడువారికి నాశ లేదు
నాదుకొను మార్గ మక్కఱలేదు మాకు
మందబుద్ధులకోసమై మరణ ముండె
దానియనుభూతియును సమృద్ధముగ నుండె

ఈదుఃఖమ్మును మరణము
పాసులు త్రిప్పుకొనియున్న ప్రభువు లనాదుల్
ఛేదించుటకన్నను నను
మోదించుటయంటె ప్రియము పుట్టెను మాకున్

స్మృతి కాని స్మృతి

[స్మృతి శతకము : ౧౦ వ పది]

మరల వివాహమాడియును మానిని! నీవు గతించి పెచ్చు పు
ష్కరమును దాటి భార్యయనుశబ్దము నాయెడలం బ్రయుక్తమై
స్ఫురణాస్వభావరీతి నినుఁ బొందును దోడ మరల్చుకొందు నా
ద్విరచితపూర్వకర్మఫలవిధు లసాధు లటంచు నెంచుచున్

ఒగిఁ గనుమూసియున్ దెరచియున్ భవదాకృతి యచ్చుగుద్దిన
ట్లుగఁ గనిపించు నిచ్చలును లోచనవీథిక నీదునవ్వు నీ
దగు గమనంబు సర్వమును నప్పటి కిప్పటి కొక్కరీతిగా
నెగడెడు విస్మృతింగనని నీస్మృతి యేమిటికో లిఖించెదన్

పోని యిది వేయికల్పనల బుంగ జగత్తును విశ్వసింప న
బ్బురమగు నమ్మకంబులకుఁ బుట్టు, గతించిన జీవి యేదో త
ద్విరహార్తిఁ బొందు జీవి మఱి కాఁడో! పరస్పరసాహ్యమెల్ల ని
ద్ధర నొకఁడే రహించుఁ బయిదారుల వారును వీర లెవ్వరో!

అనుభవపారమార్థ్యమున కైనవి మేనులు నిక్క మెన్నఁ ద
త్తనువుల కించుకేనియుఁ బ్రధానతఁ గల్గను తాదృగూహ చేఁ
దనువులయం దభిజ్ఞ యరుదారఁగఁ గల్గును వీడిపోవు న
య్యనుభవరూపజీవునెడ నట్టియభిజ్ఞ ఘటిల్లు నేగతిన్

నీవొంటంబడి నేనుఁ జత్తుననఁ దస్వీ! యింతయాకాశ నుం
దీ వే మైతివో చచ్చిపోవుపయి నే నే మౌదునో సంసృతి
వ్యాసృతిన్ మనరెండుజీవులకు నైక్యం బెన్నినా ళ్ళున్నినా
ళ్ళావిష్కారము కల్గెఁ బైని తలఁపుల్ వ్యామోహసంజాతముల్

ఆయమ నాకు భార్య యన నాతనువందలి యాస ముఖ్యమే
దో యొకజీవుఁ డాతనువు నూఁచినఁ జాలునుగాని జీవుఁ డేఁ
డో యెఱుఁగంగనా దెఱఁగియున్ మమకారము లేద వానిపై
మోయఁగముఖ్యమైనది యముఖ్యము ముఖ్యముముఖ్యమై చనన్

ఆనీదేహమునందు జీవుఁడయి యేయత్నుండో రక్షస్సా నే
లోవి నిక్కంబుగ నెవ్వఁడైనది నెలో నాకు సామాన్యంగో
కానీతంబగు సంసృతిప్రభవసౌఖ్యజ్ఞానమే చాలుఁగా
ఆసీదేహము రూప మియ్యవియె ముఖ్యంబుల్ సచేష్టాకముల్

నాయీదుఃఖ మి దేమి! నే బ్రతికియుండన్ నీవు చాకుండఁగా
నీయాదేహమునందు జీవుఁ డెనఁడేనీ మత్ప్రమాణాయువై
కాయంబున్ వహాయించియుండ దనియేకా యెవ్వఁడో నాకునై
కాయం బేటికిఁ దాల్చు స్వల్పముగనై కర్మైక్యసంధానముల్

వాఁ డెవ్వఁడో వహించిన
పోఁడిమియే లేదు నేన పూనితి నిన్నున్
వేఁడియగు కర్మబలమున
వేఁడిమి తగినంత లేక వెస మత్కర్మన్

పదివేల్నమ్మకముల్ ఘటించి కానియీ వ్యాఖ్యానముల్ చేసి కాం
చెదకున్ శాంతి ఘటింప నెంచెదనుగానీ! యింతవ్యాఖ్యానసం
పద నాసాంతము కానిదాట నిది శంపాదేహ! వాగిందిరా
స్పదమై నాయెద నొవ్వరుంతుదముఁగా స్పష్టంబుగా సాగెఁడున్

నిత్య శతకము

దుఃఖనిత్యత

[నిత్యశతకము : ౧ నపది]

కరుణాస్వాదము లెంతమందికిని శోకంబందు భార్యల్ గతిం
పను దుఃఖపరు నేను దీని నొకకావ్యంబుగా విరచించి ము
త్తరాణీదుఃఖభరంబు దీని నొకపెద్దం జేసి వా రెవ్వరె
వ్వరో యీరీతిని చేసినా రనెడుభావం బూని యగ్గించెదన్

మరియును జూడు మేను త్రపమాలి వియోగకృతిన్ రచించెదన్
మరియు వివాహ మాడితిని మానిన దింతయు లేదు జీవితం
బురుతరదుఃఖశీలి యజుఁడో మఱి రెండవపక్ష మూని దా
శరథిగాను కామినీవిగహశీలుల నవ్వులపాటు మాదృశుల్

వారివియోగకావ్యములు వ్రాసిరి పూర్వమహాకవుల్ మఱిన్
నేరిచినట్టినాఁడఁ గృతి నేను రచించెద నాకు నేనక
ట్టా! గసహించుడన్ దెలియనమ్యోద వియ్యోదలోని వట్టితోం
దగ దరహాసభాసురమనాగ్విసయాదరభావుకావలిన్

అక్కట! నేరు చావ ననుకట్టిది యున్నదె చావ నెప్పుడో
యెక్కడనో యంటన్న మతిహీనత దుఃఖము పుట్టునప్పుడే
అక్కడనే యంటంగ చెలఁగినప్పుడు దుఃఖము పుట్టదేమొ కా
దక్కట! యేడ్చుచుం జనువునందిన దుఃఖము సాజమై చనున్

నెలలు గడచినఁ దరువాత నేర్చుకొన్న
యదియు న వ్వేడ్పు జన్మతోనైన గుణము
నవ్వె దేమిటి కనుట ప్రశ్నంబు కాని
పరగ నే నేడ్తు నన్నది ప్రశ్న కాదు

ఇంకుట మొన్నడుం గలుగ రెండవు తీయను నిత్యదుఃఖకూ
లంకష పారుచున్నది బలంబుగ బిట్టు తుపాను రేఁగి దుః
ఖాంకముగాఁగఁ దక్కినదియంతయు లోకము మూఢవృత్తి సౌ
ఖ్యాంకముగాగ నాకుకొన నయ్యది కాని దదన్న మచ్చికన్

దోస మొకింగుఁ బండితుఁడు దుఃఖ మొకింగు వివేకి దుఃఖ మ
భ్యాసము చేయఁగాఁ దగినయట్టి యొకానొక విద్య సద్యఉ
ద్భాసితచిత్తవృత్తికిని బాధనికాంశము వేఁడు దుఃఖసం
తాపిసిమొ వాఁడు సాధనపథవ్యతిరిక్తుఁడు జ్ఞానవీథికిన్

కద్ది దుఃఖపు కొలని నొకుఁగలేన
గొనక వేయితుపానుల కొగ్గి కాని
యలలయలజడి యుంగదిగెనె యలసికొనఁగ
నలి నెదో కారణం బని వెక్కికొనుచు

విసము మ్రింగిన వేలుపు వెక్కసంపు
దుఃఖమును మ్రింగఁడాయె నాదుఃఖ మెంత
మనసునకు విష్టమొసఁట్టిదినుసా కాని
దీనితత్త్వమ్ము తెలిసియుఁ దెలియరాదు

అశరీరమ్ము ననాది నానంతము త్రికాలాబాధ్యముల్ మాయపే
ర్మిశకుల్ మాయకుసృష్టికర్మమునియన్నిశ్లోకమాహా! క్రియా
దశ లేనప్పుడుకూడ దుఃఖ మిది నిత్యంబై యఖండాకృతిన్
వినోదంబై పొలుపారు గూఢతమసంవిద్ధ్వనాథ్వంబునన్

కర్మ నిత్యత

(నిత్య శతకము : శివపది)

అల్పుల్ చెప్పెద రల్పకారణములన్ వ్యాపన్నదీక్షుల్ వృథా
జల్పుల్ తర్కసమూహంబు గాక పరినిష్ఠాసంప్రవద్వాహినీ
కల్పంబై ప్రవహించుచున్నయది యీకర్మంబు తద్వాహిని
శిల్పుల్ నీవును నేను యత్కృతము భాసించున్ దదావిష్టులై

ప్రళయంబందున సర్వకర్మలు నశింపంగాఁ బునస్సృష్టి సం
దళనా నేహమునందుఁ గర్మ మొదలెన్నన్ రాదు నాన్ గర్మకం
దళముల్ గాక సుషుప్తియౌ సృజన కాద్యంబౌ నిమిత్తంబు త
త్ప్రళయంబన్న విలీనతాగుణము నిద్రావస్థ తత్సర్వమున్

సూత్రప్రాయముగా వచింపఁబడియెన్ సూ! అద్ది సంకల్పమం
చత్రత్యంబు రహస్య మియ్యదియ కర్మానంత్యసాంతత్వముల్
సూత్రప్రగ్రథితంబులైన మణులై సొంపారుఁ గల్పాను ల
గ్రత్రేతాపరిదీప్తముల్ మొదల జాగ్రత్కర్మసంస్యూతముల్

స్వస్థానచ్యుతికిం బ్రియుంపక నిమిషమ్ జన్న సంవిత్రియా
నస్థాభూతము కర్మ కర్మసగులౌ బరిహర్షు లీహేతువై
పరిస్థానోజ్వలమార్గదీపములుగా భావించుచున్నారు క
ర్మస్థాసుత్వాముకల్పకల్పములుగా ద్రయ్యర్థ్వముల్ మోగగన్

ముకురాకారము కర్మ నీడ లోలయింపుల్లోట్టు సంకల్పపూ
ర్వకకర్మాగభమూనమై దనిన సర్వంబున్ బునఃకామనా
ధికసంజాతపునూత్మకర్మజనితాధివ్యాధిదుఃఖంబు పెం
చుకయూలోకము లద్ది సౌఖ్యమనుకొంచున్ నిత్యమై పొల్చెడున్

చింతితమైన పాపములు చేయుచునుందుము తత్ఫలంబు సం
క్రాంతముగాగ బోయి నరకంబున నుందుమ యిట్లు నేను ను
భ్రాంతిం జరంచుచుండెదము పారమ చెప్ప దటన్న నల్ల కా
లాంతమునందుం దాను బ్రళయం బది కర్మసుషుప్తిరూపమై

కామన లేక కర్మకును గత్తెగవెట్టి విముక్తుడై 'బహు
స్యా' మితిభావనావిషయుడై మఱియుం జను వెత్తి వే మఱిన్
గానునం గోసి నిత్యపరికల్పితకర్మత నైన దేమి లే
దే మఱిం గాని దంపయిన నేమియు లేద నిరంతవైఖరిన్

మానసారూఢుఁడనై పోరిం బగమహాంసంబోధ నిష్కామక
ర్మముసేయఁగ వలె దానికంటె మమతారంభుండనై చేయు క
ర్మము మేల్ సౌఖ్యమొ దుఃఖమో ఫలపరిగ్రాహ్యత్తసౌఖ్యంబుత
థ్యము సంకల్పము సేయ నేటికిఁ దదాత్తక్లేశభీగుంఫనై

చేకొని ముక్తులై చనిన జీవులదైన ప్రమాణ మాత్ర సం
చీకృత భాగమందు కొంత చెందద యయ్యది కర్మనిత్యతా
పాకక్రియం దాల్చినట్టి విషయంబగుఁ జిట్టెకుబిస్సు తగ్గమం
గాక యదేల యారకయ గర్తయుపంగునఁ గూడ వేయుటల్

సకలశ్రోత్రుఁడవ్యే నే శివుఁడను నే సౌఖ్యంబు లేకుండఁగన్
సుతశ్రోత్రుఁడవ్యే నే ముని వశిష్ఠుండాగ కే బ్రహ్మయై
తతసంకల్పము చేయు బ్రహ్మము సముద్యత్కర్మపుంజంబు వి
చ్యుతి లేనట్టిది కర్మ కుల్యకరణిన్ సాగున్ త్రికాలంబునన్

నిత్యతానిర్ణయము

(నిత్యశతకము : 3 వ పది)

కృప నెత దుఃఖకర్మలను నెంతగఁ జెప్పిన నిత్యతావిచా
రపథమునందు నంధబధిరంబగు దోఁచవచుఁ బోవఁగాక నే
రుపునెంగుఁ జూడఁగా నివి యరుంతుదముల్ గుణమై యవస్థమై
యెపుడు పరాశ్రయంబులు మరెద్ది నెయూపనుఁబూహ సేయకన్

శాంతి యొక్కటి పరమలక్ష్యంబుగాఁగ
నీగుణావస్థలివి శాంతిహీనములగు
శాంతి పరమందె కలద తచ్ఛాంతిపార
మొక్కఁడే దిక్కు సంసృతిఁ జిక్కునతికి

ఓతప్రోతము నున్మనీకృతవిచారోదారరత్నాకరుల్
శ్రోత్రితన్ భావపథిన్ విచారపరముల్ ప్రత్యంతరూపుల్ ఋషుల్
చేతస్సర్వపథానుశాసకులు తత్సిద్ధాంతవాక్యాగ్రణా
నీతంబై చను శాంతి వేఱుగతి లేనేలేద సంసారికిన్

శాంతిపాఠము గూడ నిస్సంశయముగ
సద్ది గనుక యూహ సేయుట యది విచార
పరామృష్టమైనట్టి స్థితి యూహ పరముకోటి
చారితార్థ్యమైన కర్మనిబంధములకు

తనకుఁ దాన సర్వోహసంధాత యొనఁడు
తనకుఁ దా సర్వవిద్యావిధాత యొనఁడు
పూర్వఋషి భావనాసస్యములను గోయు
నాయుధములైన యూహాసంతతులు గాక

అవి సూత్రీకృతమైన యర్థనము గూహశ్రేణి వ్యాఖ్యానత
స్సవిశేష ప్రతిపత్తికంబుగ గదింపబడ్డ భాష్యగ్రగల
గ్గవిశేషాదరబుద్ధియై జగము భిన్నం బయ్యెఁ దాత్పర్యసిం
ధువులం గర్మవిభిన్నతం బహుగతిం నూఁకొన్న సంసారమై

తనమతమే యథార్థమని తా నెవఁ డెంచఁడు నిక్క మెన్నఁగాఁ
దనమత మేమి యున్నయది తద్గతకాలమహర్షిలోకభా
వనముల నొక్కఁ డేని తనపట్టిన త్రోవయ కాక నిత్యమై
చనినది వేద మొక్కటియ శాస్త్రములన్నియుఁ గల్పితంబులై

తనయల్పజీవితంబం
బున నశ్వర మగుచు నెల్లఁ దోఁచిన సర్వం
బును కొలఁతబద్ధ చాలక
వినశ్వర నాఁటంబు నెంచు వీఱేఁడి యెవఁడో

విదితమనోజభావనముగ వేదపుఁజెట్లు చివళ్లు గాలికిం
గదలని రాగరంజకతఁ గాంచని చిత్రవసంతరూపమై
మృదుమధువీథులంగాఁ జరించుచు నామొడ లే నెఱుంగ నీ
పదమున సర్వదుఃఖములు బాసెడు మార్గమె గోచరించుచున్

నీనాయందఱి సమ్యక్
జ్ఞానసమాహారమైన సంవిత్పదమై
యానందనికేతనమై
యానిత్యాకార మొక్కఁడై చెలువొందున్

·

కఠము

[నిత్యశతకము : రసపరి]

ఓహో! మృత్యువు మృత్యువు
దేహంబున నంటియుండె ధీనిధి వైనన్
దేహమున నంటియుండదు
హాహా! మిత్తికిని గండ యందిచ్చెనటుల్

ముంపగు విత్తమోహమున మూర్ఖుడు తీరని కోరికం బ్రమా
దాపడి సాంపరాయమతి తా నెఱుగండు కడింది కోర్కి సా
లింపుల లోకమే తలచు లేదని చెప్పగ బరంబు నాడహో
క్రొంపకు దెచ్చు మృత్యువునకుం గను దగ్గరి మెట్టు మెన్నగన్

ఎవడవిజ్ఞాత యమనస్కుడెవ్వ డశుచి
యెవ్వడో యయుక్తహామన సెనని యింద్రి
యములను బాగరుబోతు గుఱ్ఱములు లాగ
నల్లు చను వాడు మృత్యువునాప్తమూర్తి

నెలుపలివైన కోరికల వెంబడిఁ బర్వులు వెట్టి మృత్యువ
న్నాల వలపన్ను పాశముల బాలుఁడు చిక్కుకొనున్ మా వానలీ
వల నది వేఱు వే ఱిదను భావము కలిగినవాఁడు నిత్యయా
త్రలు పొందించుఁబొందు నిరతంబుగ మృత్యువునుండి మృత్యువున్

ఎల హృదయంబునందు ముదులాది మెలంగును నూఱుగొలక నా
డులు నుతిపానియందు గడుంగడు నొక్కటి మూర్ధవిస్సృతం
బలయిక దాని బట్టుకొన కన్యల నుండిననట్టి నూఱు నా
డులఁ బడి పోవువాఁడు మృతిఁద్రోంకఁబడిం జనుఁ దానెఱుంగకన్

కృషి పొసరించుచున్నను నరింపును తత్ఫలమంతయున్ శతా
యుషులగు బుత్రిపౌత్రులను నొందు మహాలా! పసుహాస్తి
హేమముల్
తృషితుఁడ వౌచుఁ గోరును ధరిత్రినిఁ బాలనఁ జేయుచుంచుఁ గి
ల్బిషమతి నాశవెట్టు నవలీలగ మృత్యువు సర్వకాలమున్

ఏకాసము దుర్లభమో
ఆకాసము కోరుచుండు మది లభియించున్
నీకంటె మఱెవ్వండని
చేకొమ్మని మృత్యు నాశ చెంపించుఁజుమీ.

తొయ్యలులెల్ల నీ కితరదుర్లభలుఁ లభియింత్రుచున్నె నీ
వియ్యపులాడ్వ మెల్ల వహియింపుము చిత్రగాథాధిరూఢుఁడై
యెయ్యెడఁ దూర్యనాదముల నెల్లయుఁ గాలము నేలుకొన్నటం
చొయ్యన లాగుచున్నయది యోగక మృత్యువు మోగినైనను

చల్లనిపిల్ల తెమ్మెరలు చందురువెన్నెల సన్నజాజులున్
మొల్లములైన గందమొయిపూత లుశీనగదాబుకంబులున్
మెల్లనిప్రేమునూటలును మెత్తనిసెజ్జలు కమ్మఁగొజ్జఁగుల్
వెల్లనిపూఁపుటెగుల వేఁగు ని వన్నియు మృత్యురూపముల్

ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రా
ప్యోత్తరమతులైన గురుల నొందుము, జ్ఞానం
బొత్తికొనియున్న పదనగు
కత్తిసుమీ దాని దాఁటఁగా శక్యమ్మే!

కేనము

[నిత్యానందకము : శివపది]

వేల్పులచే నొకప్డు గెలిపించెను బ్రహ్మము యుద్ధమందునన్
నిల్వఁగరాని గర్వమున నెత్తికిఁ గన్నులు వచ్చి యంతటన్
గెల్పు తనంతఁ దామగనె గెల్చితి మంచును దమ్ము నెంచి యా
వేల్పులు తేగఁటంచుఁ దగి వేల్చిరి నాగ లహంక్రియామతిన్

విజ్ఞత తమ్ము దాఁటి యొగసిసను తేనను గొంచు నుండి స
ర్వజ్ఞతె యొంచు నుండిన సురప్రకరంబునకున్ నాఁటిన్ స్వయం
ప్రజ్ఞతఁ గోఁచరాని యొకవస్తువు తోఁచిన తేట మోములం
బ్రజ్ఞలు మాని చూచిరి త్రపాగతబుద్ధులు పేతశీకులై

మకుటమువంటి వాఁడు సురమండలియందు నగ్నిఁ యక్షి త
న్నికటతలంబుఁ జేరి యనె నీ వెవ, రీ వెవరన్న నేన! చె
ప్పక తెలియున్ మహాగ్ని నన, నారక యేమిటి శౌచరూప మం చనన్
వికలముగాఁగనై తగులఁబెట్టుదు సర్వము నంచుఁ జెప్పినన్

దగ్గఱకుఁ ద్రోసె నొకతృణ
మగ్గియు ముట్టుకొన దానె నది తాఁగాకన్
సిగ్గఱి పుగపుగ మండుచును
అగ్గి తొలఁగిపోయె నాశమై యది వెలుఁగన్

మకుటమువంటివాఁడు సుగమండలియందునన్నైన గాలి త
న్నికటతలంబు చేరి యని నీ వెవ రీ వెవ రన్న నేస! చె
ప్పక తెలియుఁ జురుత్తు నన వారక యేమి పొనర్తు వంచనన్
వికలముగాఁగనై విసరివేసెద సర్వము నంచుఁ జెప్పినన్

దగ్గఱకుఁ ద్రోసె నొక తృణ
మొగ్గెను వాయువును నూఁగియూఁడి ఫలము చే
కెగ్గయి సిగ్గయి తొలఁగిన
దగ్గలముగ నద్ది నాశ పరాకము నెలుఁగన్

మకుటధారియైన మఘువ్రాఁడు చనుదెంచి
యెవర వంచు నడుగ నొచ్చుకొన
నామనోపదార్థ మగుపించకుండంగఁ
బోయె నచటఁ దోఁచె ఫుల్లమూర్తి

విలసన్మోహనమూర్తి కన్పడియె నుర్వీభృత్తనూజాత ని
శ్చలసౌదామినివోలె భావసముదంచచ్ఛోభమానాంగి వే
ల్పులఱేఁ డంజలిఁ బూని మ్రొక్కె దివిషల్లోకేశ్వరీ! యింతదా
పుఁ గన్పించని దేవి చెప్పఁగదవే ప్రాణేశ్వరీ! నావుఁడున్

అదియే యానందాకృతి,
యదియే చిత్కళయు, సత్తు, నదియే బ్రహ్మ,
మ్మది సర్వశక్తిమూల
మ్మదియే, దానిని నెఱుంగ గల్పజ్ఞమతుల్

అల్ల చని సత్కరించిన యగ్నివాయు
లంతఁ జనియునుఁ గాంచినయట్టి యింద్రు
డధికుఁడై గన నింక బ్రహ్మమ్ము నెఱుఁగు
టెట్టిదో దానియునికి య దెట్టి దగునో!

.

ప్రశ్నము

[నిత్యశేతకము : ౬ వ పది]

తనగఁగఁ బిప్పలాదుని విదగ్ధుఁడైన భార్గవుండు ని
ట్లని యడిగెన్ మహాత్మా! ప్రజ నంతయు దేవత లెంతమంది క
న్నని ధరియింతు, రెవ్వరు ప్రకాశము దెచ్చెద, రట్టివారియం
దునను వరిష్ఠుఁ డెవ్వఁడు మనోవిభవాయతనా! వచింపవే!

తనగఁగఁ బిప్పలాదుఁడు విదగ్ధుఁడైన భార్గవున్ వచిం
చెను గగనంబు వాయువు విశిష్టుఁడు వహ్నియు నీరు ధాత్రి వా
ఙ్మనసులు శ్రోత్రనేత్రయుగనంబును ప్రాణము మేను తాల్చు నం
చును వెలిగింతు నంచు నను మన్ ధృతిఁ జెప్పుచు నుండ నెంతయున్

వాగలుకన్ వరిష్ఠుఁడగు ప్రాణము చెప్పెను మోహమూఁదు వ్యా
హారము లాడఁబోకుఁ డొకఁడైనవు భాగము లౌచు నేన వ్యా
పారము చేయుచుండుఁ జూచి ప్రాణము నందు ధరింతు నన్న వా
రెవరును శ్రద్ధధానత వహింపమి చే నభిమాన మూనుచున్

బాణమునుండి లేచినని ప్రాణము వారును లేచిపోవఁగా
బాణమునందు నిల్చినది ప్రాణము వారును నిల్వ భూమిభృ
త్కోశగణము తుమ్మెదయందున మధువ్రతముల్ పడి లేవ లేచి ని
ర్వాణము నందిన ట్లతఁడు వచ్చిన నింద్రియముల్ స్తుతింపఁగా

అతఁడే యగ్నిగా దీప్తి మహాసాకృతి సూర్యుఁడతండె యంబుదా
యాతుఁడతండె యింద్రుఁడును నాతఁడె వాయువునై నయాతఁడే
యాతఁడె పృథ్వి చంద్రుఁడును నాతఁడె యాతఁడె సదసత్తరం
డాతఁడె నిత్యమా నన్నుతి మాతని మించిన దైవ మున్నదే

ఆకులు బండిచక్రమున నడ్డఁ బ్రతిష్ఠితమైనయట్లు ఋ
స్తోకము లోను ఋక్కులు యజుస్సులు సామములు నాల్గువర్ణముల్
తేఁకువఁ బ్రాణమందుఁ బ్రతిష్ఠితముల్ ఋభురాజునందు న
వాక్కృతమైనతంబయిన వాణి మె సర్వనిష్ఠమూర్తినై

నీవు సమస్తగర్భముల నిల్తు ప్రజాపతివై సుఖంబులన్
జీవులు నిందిరియంబులును జేర్తువు నీకు వహింతు వెల్లరన్
దేవతలన్ సమస్తపితృదేవతలం బ్రథమస్వధాకృతీ!
యీవ యథర్వుఁ డాంగిరసుఁ డీఋషు లెల్లగ జ్ఞానరూపమై

ఇంద్రుండవు రుద్రుండవు
సాంద్రమౌనట్టి తేజములకు స్థానంబవు నీ
వింద్రియముల కధిపతివి య
తీంద్రియజ్యోతిస్సులకును దరణివి నిధివై

ఏతరువు నీది వాక్కున
చేతంబునఁ గనులఁ జెవులఁ జెంబు వాసనలఁ జూరా
నీతరువు శివకరంబగు
గాంత వడలిపోకు మమ్మ! పావనా! నీవున్

ముల్లోకములను వృత్తము
తల్లీ! నీయెడఁ బరితోషితంబయి పొలుచున్
బిల్లలయెడఁ గృపఁ బూనుము
పెల్లుగఁ బ్రజ్ఞయును శ్రీయుఁ బెంచుము కరుణన్

శ్వేతాశ్వతరము

[నిత్యశతకము : 2 వ పది]

అరయ నవర్ణుఁడౌచు నిహితార్థుఁడు తాల్చును శక్తి యోగని
ర్భరుఁడై యేకమూర్తి బహువర్ణము నంతమునందు సర్వమే
దే బాగయించు నాతఁడొకఁడే రవిచంద్రులు పంచభూతముల్
సగగ నతఁడె శుక్రము ప్రజాపతి యాతఁడె బ్రహ్మ మంతటన్

ఆతఁడె పూరుషుండు నలినాక్షుఁడు పుత్రుఁడు పుత్త్రి యాతఁడే
యాతఁడె వృద్ధుఁడై వణఁకు నాతఁడె పుట్టును విశ్వతోముఖుం
డాతఁడె నీలుఁడై హరితుఁడౌచుఁ బతంగుఁడు లోహితాక్షుఁడై
యాతఁడె మేఘముల్ ఋతువు లంబుధి యాతఁడు కాని దున్నదే

అజ బహుసంతతిం గనెడు నట్టిది లోహిత శుక్ల కృష్ణ సా
మజగమునన్ సరూప జుషమాణుఁ డజుం డొకరుండు దానిభా
వజకృతులందుఁ గ్రిందగుచుఁ బైనగుచుండును భుక్తభోగుఁడై
యజుఁ డొకరుండు దానివిషయమ్ముఁ ద్యజించుఁ బరోక్షకాముఁడై

మొనసి సుపర్ణముల్ సయుజముల్ సఖముల్ యుగళంబుభిన్నవృ
త్తిగ లోకవృక్షమందునను తేకువనై పరిష్వజించెనుక్
నొగులలయి పిప్పలంబును దినుక్ ఖగమొకటొండు దుర్బలమై యొం
ఖగ మొకయింత ముట్టకయు కన్నులలోం గనుచుండ నిచ్చలుక్

ఒకతరుశాఖయందునను యుండియు నీశుండను మానసాన్యుండై
వికలమనస్కుండై యనుభవించెను దుఃఖనయాంబుధిలో
నొకతరుశాఖయందునను యుండిన యాతని సర్వలోకశా
సను మహామాహాత్మ్యునిన్ గని మొసంగును దానును వీతశోకుండై

మహితరహస్యసంగంబు పరమంబగు వ్యోమమునందు బుక్కులున్
దహనసుముఖుల్ సురాళి నిహితస్థితిం గాంచును వట్టిదగ్గుతుం
డహాగసా మేని చేయు విదితాఖిల వేదుండు వాని నేగ కా
మహితునియందు నిచ్చలు సమాసత శాంతుగు విజ్ఞతాఖినుల్

ఛందము యజ్ఞముం గ్రతువు సద్వ్రతముల్ మఱిభూతభవ్యముల్
చెందిన వెన్ని వేదములు చెప్పునో విన్నవి నన్ను మాయ రూ
పం దనంగ సృష్టి చేయు సకలాధిపుండీశ్వరు నాతండొక్కండే
దెసంగును మాయయే ప్రకృతి నొల్లెడ నిశ్వరు సంగముద్రయే

ఈశుఁడు దేవతాప్రభవహేతువు సంస్థితిహేతు వౌండు వి
శ్వేశుఁడు రుద్రనాముఁడన్ ఋషి మహేశుఁ డతండు హిరణ్యగర్భులో
కేశుని జాయమానుని వహించుచును దర్శనమాత్ర మానుదా
నై శుభబుద్ధి ప్రేమ సకలాంతరసంగములం గూర్చు గావుతన్

ద్విపద చతుష్పదంబులను దేవతలన్ మఱి యెల్లలోకముల్
కృపమెయి నేమహేశుఁడై భరించునొ యొక్కఁడు తాను
సూక్ష్మసూ
క్ష్మపువెలుఁగొక్కఁడై కలిలమధ్యమునందు ననేకరూపవి
శ్వపుఁగోట స్రష్టయై నిల్చువాని ననంతము శాంతిఁ గాంచెదన్

ఆతఁడె కాలమునను భువనాళిఁ గతుఁ బోషించుచుండుఁ దా
నాతఁడె విశ్వభూతములయందు నగూఢత సంచరించుఁ దా
మాతనియందె బ్రహ్మఋషు లందఱు దేవతలున్ నిలింత్రు త
జ్జ్ఞాతను మృత్యుపాశముల సంతతియాఁదున ఛేత్తయయ్యెదన్

మాండూక్యము

(నిత్యశతకము : ౮వ పది)

ఖండ మఖండమై చనిన కాలము సర్వము నోంకృతిప్రపంచా
మండిత మోంపదార్థమె సమంజసమై చను బ్రహ్మమాత్మని
త్యుండును నొక్కరుండును చతుష్పదుఁ డాతఁడె సర్వకాలబ్ర
హ్మాండసమస్తకారకుఁ డనాద్యుఁ డనంతుఁ డతండె సర్వవిదుః

ప్రథమపాదము వైశ్వానరంబు స్థూల
భుక్కు నేకోనవింశతిముఖము సంగ
సప్తకము బహిఃప్రజ్ఞము జాగరితము
స్థానమైనది సర్వమాయానుతంబు

చను ద్వితీయపాదము తైజసము వివిక్త
భుక్కు నేకోనవింశతిముఖము సంగ
సప్తకమ్ము నంతఃప్రజ్ఞ మాప్తమైన
స్వప్నవీధియె దానికి స్థానభూమి

కమం దృతీయము ప్రజ్ఞానఘనము ప్రాజ్ఞ
మొంను నానందమయము నానందభుక్కు
నొకండు దని సుషుప్తస్థాన మొక్క కోర్కె
తూలు స్వప్నము తూలు చేతోముఖంబు

ఆతండె సర్వేశ్వరుండును
నాతండె సర్వజ్ఞుం డతండె యఖిలప్రభవుం
డాతండె యంతర్యామియు
నాతండె భూతముల కెల్ల హర్తయుం దలంపన్

ప్రజ్ఞము నాంతరప్రజ్ఞము బాహిర
ప్రజ్ఞము నుభయతఃప్రజ్ఞ కాదు
ప్రజ్ఞేతరంబును బ్రజ్ఞానఘనము కా
దగ్రాహ్య మవ్యవహార్య మగుచు
నది యదృష్ట మ్మచింత్య మ్మలక్షణము న
వ్యపదేశ్య మదియ శివంబు శాంత
మేకాత్మగతప్రత్యయైకసారంబు ప్ర
పంచోపశమము నవంచకంబు

ఇది వస్తుగము విజ్ఞే యనియు నాత్మ
కడఁగి యక్షరంబు నోంకార మిద్ది
కలుగు నాలు గవాగంబు లవాగముగను మ
వాగ మి ట్లధిమాత్రి నస్మఖండయుక్తి

అరయ జాగరితస్థాన మది అకార
మనియు వైశ్వానరం బందు నాప్తివలన
నాదిమత్త్వమువలనఁ దద్వేది సర్వ
కామములు పొందుఁ బ్రథముఁడై కాంచుఁ బ్రీతను

అరయ రెండవ స్వప్నస్థాన మద్ది తైజ
సం బుకారము కర్షదే సాకు మాత్రి
మరియు నుభయత్వంబు గాన సమానుఁ డగుచు
బ్రహ్మవిత్కులజుఁ డగు స్వప్నవేది

మూఁడవది సుషుప్తస్థానమును మకార
మద్ది ప్రాజ్ఞము మితిచేత నంత్యమగుట
నెవఁడు తద్వేత్త వాఁడు సర్వేశ్వరుఁడును
సర్వమాతయు వాఁడై యపీతి వాఁడు

ఒగిఁ జుసుష్గ సుద్ది యోంకార సున్యవ
భాగ్య నెుకఁడు శివము నచ్ఛ మాత్మ
ఆత్మచేతఁ జొచ్చు నాత్మయుం దాతఁడు
నెవ్వఁ డెఱుఁగు నిద్ది నెవ్వఁ డెఱుఁగు

ఈ శా వా స్య ము

[నిత్య శతకము : నవపది]

ఏది జగంబునం గదలు చింతయు నున్నను నద్ది యీశ్వరా
చ్ఛాదిత, మందుచే జగము చొప్పనఁ బోక భుజింపుమీ!, పర
శ్రీ దొరగింపఁ బో మనసు చేయకు, వర్ష శతంబు జీవితే
చ్ఛాధృతిఁ బూనియుండు మను సంగతకర్మము లాచరించుమా

ఈ గతి సంచరించు నరు డింతయుఁ గర్మము తాఁకఁబోవ దీ
నాగుణయుక్తు బద్ధుఁడగు వాఁ డెవఁ డాత్మహనుండు వాఁడు మృ
త్యాగ్రగమౌ వేళ ఘనతమసాభిధమైన యసుర్యలోకముం
ద్రాగమనంబు సేయు వితతంబుగ సూర్యసుదివ్యపేతమున్

మనసున కద్ది పూర్వ మతిమానసవేగము నిత్య మొందు దా
నినిఁ బడి పర్యాలెత్తును మనీషయు సర్వము మాతరిశ్వనా
రినిచయ మద్ది యొక్కఁడు భరించుఁ జలాచల మద్ది దూరమం
దున నికటంబునన్ వెలిని దోఁచును లోపలఁ దోఁచు సంతతమ్

అఖిలభూతమ్ము లాత్మగను, దాత్మ యఖిల
భూతములయందుఁ గాఁ జూచెడు పురుషునకును
లేదు విచికిత్స, కోపమ్ము లేదు, లేదు
శోకమును, సర్వ మొకటిగాఁ జూచు నెడల

అది శుక్రంబు నకాయ మవ్రణము సర్వాంతస్సు నస్నావిరం
బది శుద్ధంబు నపాపవిద్ధము మనీషాస్థాని తా నొక్కఁడు
న్నది సర్వంబును దానయైనది జగన్నానాపతుల్ దానిశ
శ్వదనూనాజ్ఞను సర్వకాలము సమర్ప్యత్వంబు దీపించుచున్

ధీరులనుండి మా కిది శ్రుతిన్వ్యవహారము వచ్చుచుండె వి
ద్యాగతికిన్ ఫలం బొకఁడు నన్య మవిద్యకు, రెండు నేర్చినన్
బేరిమి దాఁటు మృత్యువు నవిద్యను దత్కృతకర్మపేర్మి వి
ద్యారుచిరాభిమగ్న నమృతత్వముఁ గాంచు సనాతనస్థితిన్

ధీరులనుండి మా కిది శ్రుతివ్యవహారము వచ్చుచుండె వే
ర్వేరు ఫలాభిసంధి యగు బిట్టు నసంభవసంభవంబులన్
మేరలు దాఁటినొంతయును మృత్యువు దాఁటు నసంభవంబు చేఁ
దారిన మాయ నోర్చి యమృతత్వము గాంచును సంభవంబుచే

కదు సత్యాసుఖము మాయం
బడియుండె హిరణ్మయంపుఁ బాత్రము చేతన్
గదు దయఁ దెరువుము పూషుఁడ
దడఁబడనీకుండ సత్యధర్మునికొఱకున్

ఇఁక వాయు వనిల మమృతము
ప్రకటశరీరమ్ము నేఁడు భస్మాంతంబై
యకటా! యేమి పొనర్చితి
వి కాయ మప్పుడు స్మరింపవే! యోక్రతువా!

ఓయగ్ని! మంచిత్రోవను
బోవెడు గతి నమ్ముఁ గొంచుఁ బో! వక్రింబా
నేయధ్వ ముడిగి నీకును
భూయిష్ఠంబు నమఉక్తి పొనరింతుమయా!

శాంతి శ్శాంతి శ్శాంతిః

(నిత్యశతకము : ౧౦౦ వ పది)

ఘన మహి శాకయుండు సహస్రాయతనంబు పొనర్చుచుండగా ఘ
నసమూహకంబు లోకమున శాశ్వతమం చని యందురే శిలా
ఘనపు ని భాగ్యసంస్మృతికిఁ గట్టెను సౌధ మొకండు ప్రేమని
ష్ఠుఁడుగు సామ్రాజ్యయంబునకు వచ్చిన చేటది లేని ఖ్యాతికిన్

నాపసినాఁటను నీవు లలనా! పితృదత్తపు నాకు నేను గా
సి పొనరించి దేయఘమొ యెవ్వనినో హరియించి తేను లే
దే పశుతీ! నినుఁ జడము హీనము ఛాయియు దివ్యమాంధ్రభా
షాపగమోత్తమంబయిన సౌధము కట్టితి నే సురాలయా !

ఏతొలినాఁటి సాగరము తేలిన యాంధ్రులభావలోన ప్ర
స్ఫీతత సంస్కృతోక్తులనుఁ బెంచిన యాంధ్రులభావలోన మ
చ్ఛ్రేతము సొమ్మసిల్ల విరచించిన యీకృతి రాజకీయమౌ
జాడ్యముదైన నొత్తిడికి సంశయ మందెద నిత్యతాస్థితిన్

గనయుఁడా సార్వముఖీనసృష్టి యగునన్ గీర్వాణసారస్వతం
బున నైనం దనయంత శిల్పి కలుగంబోఁడన్న నన్నయ్య వ్రా
సిన భాషన్ గని యుంచి యీకృతి పరీక్షింపన్ దిశోత్సాహులై
వనితా! నీస్మృతికావ్యనిత్యతకునై వాదోపవాదంగ నాఁ జెదర్

బహుసిద్ధాంతవిదూషితంబయిన యీభాషాప్రవాదంబునన్
విహరద్వ్యాకరణానుకూలరచనావేశంబు దోషంబుగాఁ
ప్రహరింపంబడి సందియంపడెడ దీనవ్రాత్యస్వాహాకావ్యని
గ్రహభీతిన్ గ్రహభీతి నాగరికరాకాచంద్రబింబంబు నాన్

చూడను లేని నూతనబుధుల్ జనియించిరి సాగరంబునం
గూడిన యుప్పు నీడ్వఁగను గోవిదులింపుగఁ జేయనచ్చునా
కూడిక నిప్పు సర్వమునకుం బొసఁగింపఁగ రాదు నిత్యమై
కూడిన యుప్పులం దెలిసికోను నిరంతరయత్నశూరులై

అయ్యో! సర్వము కుద్దలించెదర యీయజ్ఞానపూర్ణమూఁక తా
మొయ్యన్ వే యధికారధూర్వహతకై యుయ్యాలలన్
గచ్ఛముల్
కయ్యాల్ కోయుటలున్ సరస్వతి భయగ్రస్తాత్మయై గూడెంగొ
ముయ్యో రైచను శాంతి గావుత మహామోహాబ్ధిపర్యాప్తికిన్

శాంతి సమస్తభావనామయసాగరగంభీరభావస్వామూర్తికిన్
శాంతి పరాభిమానమతిసంగతమోహమహాంబురాశికిన్
శాంతి మహాఘసంజనితజాతవిభీతిప్రభావసం
భ్రాంతికి భ్రాంతిమూలకవిపత్తతికిన్ కృతదైత్యసంహతికిన్

శాంతి సమస్తపాతకసమంతతికిన్ నిశితాగ్రగోచరాళి
భ్రాంతికి శాంతి శాంతి సతిఖాకసమస్తసమూర్జితాగ్నిసం
శాంతికి శాంతి సంతతమనోపరివృత్తదనూనమోహమో
ద్రాంతవిశాలసంతతికి దాంతహృషీకకరాళికేళికిన్

శాంతి సహాసదాగ్ధస్వనసంతతికిన్ జలభూతపాళికిన్
శాంతి మహాగ్నిభూతపరిమస్తుకు శాంతి మసుప్రత్యూహాంబు
భ్రాంతికి శాంతి శాంతి ప్రసిగాఢితగాఢవిధమప్రత్యూహసం
భ్రాంతికి శాంతి శాంతి సుకృతవైభవప్రవృత్తికిన్